

# బొమ్మా బొరుసూ

విహారి

సాంబశివంగారు పద్యాలు చదువుతుంటే చాలా హాయిగా వుంటుంది.

ఆయన తెలుగు మాష్టరుగారు!

పాఠం చెప్పటం పావు గంటయితే, వేరే పద్యాలు చదవటం అరగంట—ఇది ఆయన క్లాసు ప్రత్యేకత!

సాంబశివంగారు పద్యం చదువుతున్నారు—"పాటున కింతు లోర్తురె, కృపా రహితాత్మక! నీవు త్రోయ నిచ్చోట భవన్న ఖాంకు రమునోకె కమం గొనుమంచు చూపి...."

ఇక్కడ ఆయన చాలా స్వారస్యాన్ని పొలికించ సాగేరు. ఆ చూపటాన్ని రక రకాలుగా తన స్వరంలో మెలికలు తిప్పుతూ—తనలో తాను రసానందాన్ని పొందుతున్నారు.

"మాష్టారూ...." ఎవరో కుర్రాడు పిల్చేడు. సాంబశివంగారికి చికాకేసింది. తన ఏకాగ్రతకి భంగం కలిగినందుకు.

"చూపి....చూపి....చూపి....ఎంత సేపు మాష్టారూ, అర్థం చెప్పండి...." వెనక బెంచీలోంచీ మాట వినిపించటం మరో మూలనుంచీ కిసుక్కుమన్న నవ్వు రావటం వొకేసారి జరిగిపోయినై.

సాంబశివంగారు చిరునవ్వు చిలికించేరు. "పిచ్చి సన్నాసుల్లారా! అదే రమణీయార్థ ప్రతిపాదక శబ్దంరా. ధ్వని అంటే అదే; అదే కావ్యాత్మ. 'ఇచ్చోట' అన్న పదంలోనూ, 'చూపి' అన్న పదంలోనే వున్నది వున్న వ్యంగ్యమంతా. దాని ఘనత కవి హృదయాన్నెరిగిన వారికే అంతు పట్టుంది...." అని మరో మారు గుటకలు మింగి, "వాల్లేగానీ పాఠం తీయండి. 'సీతా పరిత్యాగం'....కంకంటి పాపరాజు" అంటూ పుస్తకం తెరిచేరు.

రంగడికి మాష్టారి మాటలు అర్థం కాలేదు.

వెనక బెంచీలోంచి మరోసారి నవ్వు వినిపించింది. ఆ వెనక బెంచీకి ఓ ప్రత్యేకత వుంది. వాళ్ళంతా పరీక్ష తప్పటంలో ఏండ్లు మీరి అక్కడే ఆగిపోయిన వృద్ధులు!

రంగడు అటుకేసి విచిత్రంగా చూశాడు. వాళ్ళలా ఎందుకు నవ్వుతున్నారో అంతు పట్టలేదు.

"సైలెన్స్....సైలెన్స్...." సాంబశివంగారు డస్టర్‌తో టేబుల్ మీద కొట్టి క్లాసంతనీ కలయ జూసేరు.

రంగడు మాష్టారి వైపు పరీక్షగా చూసేడు. ఆయనగారు ప్రస్తుతంలోకి ప్రవేశించారు.

రంగడు కూడా పుస్తకం తెరిచేడు.

* * *

పొద్దు వాటారుతోంది. కోటయ్య కుక్కి మంచంలో పడుకుని ఆకాశం కేసి చూస్తున్నాడు. తెల్లటి మబ్బులు జాలుగా సాగిపోతున్నై. వేపచెట్టు మీద పిట్టలు కిచకిచ లాడుతున్నై.

కోటయ్య నెమ్మదిగా లేచి కూర్చున్నాడు. దగ్గు తెర వచ్చింది. కేకరించి కళ్లెను పుమ్మేశాడు. ఆయాసంతో ఛాతి ఎగిరి పడసాగింది.

రంగడు వస్తూనే కుండలో నీళ్ల గ్లాసులోకి వంచి కోటయ్య కిచ్చేడు. "దగ్గు తగ్గినట్టు లేదే."

కోటయ్య నీళ్ళ గ్లాసు క్రింద పెడ్తూ అన్నాడు. "వచ్చినంత తొందరగా తగ్గిపోవురా రంగా రోగాలు...."

'డాక్టరుగారి మందుకు తొందరగానే తగ్గాలే ఏ జబ్బయినా...' రంగడు మంచం పట్టెమీద కూర్చున్నాడు.

"ప్చ్....ఏందిటో నా ఖర్మకి డాక్టరు బాబేం చేస్తాడు."

"అదిగో, ఆ మాటే అనొద్దన్నది డాక్టరు బాబు. మంచి మనసు. చల్లని చెయ్యి ఆయనచేత్తో మందిస్తే క్షణంలో

బాధ తగ్గుతుందని నువ్వే గా తాతా చెప్పింది."

"అవున్రా రంగా! విసుగుదల మీద ఏం(వనుకున్నా. ఏ మాట కామాట చెప్పుకో వాలి. ఆ సాయిబాబుగారు దేవుడు లాంటి మనిషి. తీవా బిక్క్కా కోసం ఊరికే మందు లిస్తున్నాడా! ఊళ్ళో వున్న కుష్ఠు రోగు ల్నందర్నీ ఒకచోట చేర్చి వాళ్ళందరికీ కూడూ, గుడ్డా, మందులూ ఇస్తున్నాడా! ఎవరే సాయం కావాలని వెళ్ళినా-లేదనడు. తనవల్ల కాదనడు. అరటిచెట్టు లాంటి మనిషి .."

"అంటే ." రంగడు ఉత్సుకతతో అడిగేడు.

కోటయ్యకి ఆయాసం ఎక్కువైంది. మళ్ళీ దగ్గు వచ్చింది.

క్షణాల తర్వాత అన్నాడు. "అరటి చెట్టు నిలువెల్లా ఉపయోగ పడుతుందిరా రంగా....ఆయనా అంతే ..."

"డాక్టరుగారు అంత గొప్పవారన్న మాట."

"ఊఁ" అని మూలిగి నడుం వాల్చేడు కోటయ్య.

రంగడు వంగి మంచం క్రింద చూసేడు. అక్కడున్న సీసాని చేతుల్లోకి తీసుకుని లేచేడు. అది ఖాళీగా వుంది.

"మందు అయిపోయింది తాతా. డాక్టరుగారింటికి పోయి మందు తెస్తాను." రంగడు బయల్దేరాడు.

"సర్లే....వెళ్ళి రా. వద్దన్నా నువ్వు వూరుకోవుగా...." అంటూ ప్రక్కకి తిరిగేడు కోటయ్య. రంగడు ముందుకు సాగేడు.

చేనుగట్టు మీద నడుస్తున్న రంగడి ఆలోచన డాక్టరు సాయిబాబు చుట్టూ తిరగ సాగింది.

"డాక్టరు చాలా మంచివాడని కోటయ్య తాత చెప్తూ వుంటాడు. డాక్టరు చాలా దయామయుడని అమ్మ కూడా అంటుంది. సాయిబాబుగారి మంచితనాన్ని తనూ అనుభవించాడు ఓసారి.

'జనవరిలో....తనకు స్కూలు ఫైనల్ ఫీజుకి డబ్బిచ్చేడు సాయిబాబు. ఆ వేళ ఆయనన్న మాటలు తనకు ఇంకా గుర్తు న్నాయి. "చదువు చదువుకోసమే అన్న ట్లుండకూడదోయ్ రంగా! చదువు జీవి తంలో చాలా విషయాలకు అర్థం చెప్పాలి. అలా దాన్ని మలుచుకోవాలి మనం. గుర్తుంచుకో "

ఆయన మాటల్లో భావం లీలగా అర్థ మయింది తనకు.

ఆ రోజు సాయంత్రం కోటయ్యతాత నడిగితే వివరంగా చెప్పాడు. కోటయ్యతాత చెప్పిన పోలిక తనకు బాగా నచ్చింది. అది చెఱువులో నీళ్ళ పోలిక. ఆ నీళ్ళని కొంతమంది మంచినీళ్ళుగా త్రాగేందుకు ఉపయోగించుకుంటారు; కొంతమంది అవే నీళ్ళని మరికొన్ని అసహ్యపు పను లకూ వుపయోగిస్తారు. చదువూ అంతే నన్నాడు

కోటయ్యతాత తెలివిగలవాడు. డాక్టరు బాబులాగానే తాత కూడా చాలా మంచివాడు—

గట్టెక్కి రైల్వే లైనుమీది కొచ్చేడు రంగడు. చెక్కలమీద గెంటుతున్నవాడల్లా ఆగేడు. తలెత్తి ముందుకుచూసేడు. టౌటక్ సిగ్నల్ కనిపించింది. పట్టాలు దాటి ఇవతలకి వచ్చేడు. గట్టుమీది కాలిబాటలో నాలుగైదు గజాలు నడిచేడు.

రంగడికళ్ళు ఆర్ద్రమైనాయి. కంకరాళ్ళగుట్టమీద కూర్చున్నాడు. ఏడాది క్రితం జరిగిన సంఘటన గుర్తు కొచ్చిందతనికి.

-సాయంత్రం ఆరుగంట లౌతోంది. స్కూలునుంచే వస్తున్నాడు తను. రోజూ రైల్వేరైలు స్లీపర్‌మీద నడుస్తూ. మధ్య మధ్య పట్టామీద 'బ్యాలెన్స్' చేసుకుంటూ ఇంటికెళ్ళి పట్టటం తనకు చాలా అలవాటు, ఆ వేళా అలాగే నడుస్తున్నాడు తను. తన ఆలోచనంతా స్కూల్లో జరిగిన 'ఖోఖో' పోటీమీద ఉంది. ఆలోచిస్తూ నడుస్తున్న తనని ఉన్నట్టుండి ఎవరో ప్రక్కకి లాగేరు. గుండెలు దడదడలాడేయి తనకు,

-భీకరంగా రోద చేసుకుంటూ వెళ్ళిపోయింది రైలు. భయంనిండిన కళ్ళతో ఆయనవైపు చూసేడు తాను. వంకీ కర్రని చెయి మార్చుకుంటూ తనభుజంమీదతట్టి, కళ్ళతో నవ్వేడాయన. ఆయనే కోటయ్య తాత. ఇద్దరూకలిసి వూళ్ళోకొచ్చేరు....

రైలు మీదికొచ్చిపడుతున్నా కోటయ్య తాత ప్రక్కకి లాగేవరకూ తనకెలా తెలీకుండా వుందా అనేది-తన కిప్పటికూడా చాలా చిత్రంగానే వుంటుంది. ఈ మాట తాతతో అన్నప్పుడల్లా ఆయన తమాషాగా 'లీల' అంటూవుంటాడు.

ఈ లీల అనే మాటని ఆ తర్వాత మరోసారి అంత చిత్రంగానూ అన్నాడు కోటయ్య తాత.

గేటు మలుపు తిరిగి, రోడ్డుమీది కొచ్చేశ రంగడు. జనం, రిక్షాలు, లారీలు, కార్లు. పేవ్‌మెంట్‌మీద నడవసాగేడు రంగడు.

తాతచెప్పినకథ మనసులో మెదిలింది.

"నాకూ వో కొడుకూ, వో కూతురూ వుండేవాళ్ళురా రంగా. తల్లి లేని పిల్లలని చాలా గారాబంగా పెంచేను వాళ్ళని, మా

జంతు ప్రదర్శనశాలలో ఒకే బోనులో సింహమూ, గొర్రె ఉండటం చూసిన ఒక ప్రేక్షకుడు "సహజీవనానికి ఇదో గొప్ప ఉదాహరణ!" అన్నాడు.

కాపలావాడు "ఔను. రోజూ ఒకో కొత్త గొర్రెతో సహజీవనం చేస్తూనే వుంటుంది!" అన్నాడు.

[illegible]

రామంకి చదువు వొంటపట్టలేదు. స్వరాజ్యం మాత్రం చాకులాంటి పిల్ల. ఇంట్లో చాకిరీ అంతా చేసుకుని బడికెళ్ళి చదువుకొచ్చేది. ఏ పరీక్షలోనన్నా 'ఫస్టు' మార్కు తప్పిపోతే ఇంటికొచ్చి చాలా బాధపడేది. అక్కణ్నుంచీ దానిపట్టుదలపెరిగేది. ఇక చదువేచదువు అమితంగాచదువుకునేది. రామంకి పాతికేళ్ళు నిండాయ్. బడితెలా వూరంతా తిరగటం తప్ప మరోపని చేసేవాడుకాదు. చెడుస్నేహాలు మానెయ్యమని ఎంత చెప్పినా వినేవాడు కాదు. అందుకే ఫలితం అనుభవించాడు. ఏదో గొడవలో వాణ్నెవరో హత్య చేసేరు.''

తాత కంఠం పూడుకుపోయింది. తనకు కాళ్ళు చేతులు వణికేయి. క్షణం తర్వాత తాతే చెప్పసాగేడు.

''స్వరాజ్యం యం. బి. బి. యస్. ప్యాసయింది. నా కున్న మూడెకరాలకు గాను ఎకరం మిగిలింది. విదేశాలకి వెళ్ళే అవకాశమూ వచ్చింది- గవర్నమెంట్ స్కాలర్‌షిప్ సహాయంతో. ఎప్పుడనుకున్నావ్? ఇప్పటికి పదహారేళ్ల క్రితం, రాజ్యం అమెరికా వెళ్ళిన రెండేళ్లదాకా ఉత్తరాలు రాసేది నాకు. ఆ తర్వాత ఏడాది జాబుల్లేవు. ఉన్నట్టుండి వో రోజు పెద్ద ఉత్తరం వ్రాసింది —'త నెవర్నో అమెరికన్ డాక్టర్ని పెళ్లాడినట్టూ, ఆ దేశంలోనే స్థిరపడినట్టూ.''


''చాలా అన్యాయం. నిన్నొక్క వొంటరిగా వదిలేసి.'' అరిచాడు తను.

తాత నవ్వేడు.

''ఆ అమ్మాయ్ మంచిదికాదు.'' అ గట్టిగా అన్నాడు తను.

తాత తనవైపు చిత్రంగా చూ ''అంతా, లీలరా రంగా'' అన్నాడు.

సాయీ నర్సింగ్ హోమ్‌లోకి ప్రవే శించాడు రంగడు. వరండాలో చాలామంది మనుషులున్నారు. అక్కడికి వెళ్ళి వొ బెంచీ మీద కూర్చున్నాడు. ఎదురు బెంచీ మీద కూర్చున్న నడి వయస్సాయన ఏదో చెప్తున్నాడు. చాలామంది వుత్సా



హంగా వింటున్నారు. రంగడికి కుతూహలం కలిగింది. లేచివెళ్ళి వాళ్ల దగ్గరగా నిలబడ్డాడు—

"లాల్‌బహదూర్‌చౌక్‌లో బస్‌స్టాపు లేదూ. అక్కడ డాక్టరుగారు 'షెల్టర్' కట్టిస్తున్నారుట."

♦ ♦ ♦

రంగడు ఇంటికి చేరేసరికి రాత్రి ఎనిమిది దాటింది.

'వెధవకి డబ్బు మదం. ఆడికి డబ్బుంటే ఎవడికేం గొప్ప. బాగ్గెమంతు దైతే పూటకి పదిసార్లు తినమను. ఇరవైసార్లు బయటు కెల్లమను.''

మల్లన్న అరుస్తున్నాడు.

-చూరుక్రింద అరుగుమీద నులక మంచంలో పడుకుని వున్నా డతను.

మల్లన్న రంగడి తండ్రి. అతను బియ్యపు కొట్లలో ముఠాపనులు చేస్తూ వుంటాడు.

రంగడు ఇంట్లోకెళ్ళి పుస్తకాల సంచీని గోడకు తగిలించేడు. తల్లికోసం చూసేడు. ఆవిడ ఇంట్లో లేదు. రంగడు చొక్కా విప్పి తాటిగుంజకు కొట్టినమేకుకు తగిలించి దొడ్డివైపు వెళ్ళేడు.

చుక్కమ్మ బావిదగ్గర వుంది. తొట్టిలోకి నీళ్లు తోడుతోంది.

రంగడు అటుగా వెళ్లేడు. తొట్టిలో నీళ్ళుతీసుకుని కాళ్ళూ మొహమూ కడుక్కుంటూ అడిగేడు. "ఎవర్నే అమ్మా అయ్యా తిట్టున్నాడు."

"ఆఁ....రోజూ వున్న గోలేగా. చుక్క ఎక్కువైన కొద్దీ అయ్యగారి తిక్క ఏక్కువౌతుంది.''

రంగడికి అర్థమైంది. అయ్యా మళ్ళీ తాగొచ్చేడన్న మాట. రంగడికి మనసులో దడ ప్రారంభమైంది. తాగొచ్చిన తండ్రి చేసేపనులు అతనికి బాగాతెలుసు.

"నువ్వెళ్ళి గిన్నెలో కూడు పెట్టుకు తిను.'' చుక్కమ్మ బొక్కెనని విసుగ్గా కిందపెట్టి - సందు వైపుగా వెళ్ళింది. రంగడు ఇంట్లోకి నడిచేడు.

అన్నం ముందు కూర్చున్న రంగడికి తండ్రిమాటలు వినిపించసాగినై.

"ఆడి బతుక్కతోడు, నన్నెత్తిపొడుస్తాడా, ఆడు అడ్డమైన ఆడాళ్ళతో తిరగటంలా.—

"ఆ మాటే అనొద్దనేది. ఆడికీ మీకూ పోలికా, ఏనిగుకీ, పీనిగకీ వంతెట్టా.... మా తమ్ముడికేం....''

అమ్మ వాకిట్లో కొచ్చినట్టు గ్రహించాడు రంగడు. తండ్రి తిడుతున్నది ఎవర్నోకూడా అర్థమైందతనికి.''

"ఏఁటే అన్నావ్... నేను పీనిగనీ. మీ తమ్ముడేనుగానా" అయ్యా కుక్కిమంచంలోనుంచి లేవటం, అమ్మ వీపు మీద దెబ్బపడటం తెలిసింది రంగడికి.



కంచంలోనే చెయ్యి కడుక్కుని లేచి, బయటికొచ్చేడు కంగారుగా.

మల్లన్న చుక్కమ్మ కొప్పు పట్టుకుని వంచి వీపుమీద కొట్టున్నాడు.

"దొంగలం....తమ్ముడ్ని నకేసుకొండావ్. ఆడేమో నన్ను తాగుపోతంటూ వూరంతా చాటింపేత్తాదా?"

పళ్లబిగించి, గుప్పెటితో పొడుస్తూ చిందులు తొక్కుతున్నాడు మల్లన్న. అతనిచేతులు పక్కకి తోసేస్తూ, ఏడుస్తూ, "ఆడేం లేనిమాటనలేదు. ఉన్నమాటంటే వులుకెందుకంటా...." అంటోంది చుక్కమ్మ.

"ఏందే వున్నమాట ఎదవముండా, నేను తాగుబోతునా!" చుక్కమ్మను ఈడ్చి పక్కకు తోసేడు మల్లన్న. ఎండిన ముళ్ళ గోరింట పొదలో పడిపోయింది చుక్కమ్మ.

రంగడికి మనసంతా కలచినట్లయింది. చుక్కమ్మ దగ్గరగా వెళ్లి ఆమెని లేవదీసేడు. చుక్కమ్మ చేతులు, కాళ్ళు, నడుము గీరుకుపోయాయి.

"నేను తాగుతాను, తందనా లాడతాను, అది నా యిష్టమే - నా యిష్టం. ఆడేం నాకు పెట్టి పోషించటం లేదు. పిచ్చిపిచ్చిగా వాగారంటే ప్రాణంతీస్తాను జాగ్రత్త." మల్లన్న మంచంమీది కండువా మీదేసుకుని తూలుతూ వెళ్ళిపోయాడు.

"ఛీ....ఛీ....ఏం మనిషో-ఎద్దెమనిషి తాగుడుతో ఇల్లూ, వొల్లూ గుల్లయిపోతుంటే లేదుగానీ, అయ్యగార్ని ఆ దేదో అంటే పొడుచుకొచ్చింది."- ముక్కుపుటా లెగరేస్తూ. విసుగ్గా లోపలికివెళ్ళింది చుక్కమ్మ.

రంగడు అరుగుమీద కూర్చున్నాడు.

అతని మనస్సును రకరకాల ఆలోచనలు ముసురుకోసాగేయి. తనకు వూహ తెలిసి నప్పట్నుంచీ అయ్యకి ఈ అలవాటుంది. అమ్మకీ ఇలా దెబ్బలు తినటం అలవాటై పోయింది. తాగుడు మైకంలో వొళ్ళు తెలీకుండా ఉన్నవాణ్ణి నువ్వెందుకు రెచ్చ గొట్టావంటే ఊరుకోదు అమ్మ. అయ నేమన్నా దురుసుగా అనగానే అంత దురుసుగానూ తనూ సమాధానం చెప్తుంది.

చాలాకాలంగా తెగని ప్రశ్న ఒకటి రంగణ్ని వేధిస్తోంది. సినిమాల్లో చూపినట్లు, పాఠాల్లో చదువుకున్నట్లు భార్యాభర్తలు నిజంగా అనుకూలంగా ఉంటారా అని. దీనికి కారణం తనతల్లిపట్ల తండ్రి ప్రవర్తనే.

రంగడికో సంఘటన గుర్తుకొచ్చింది.

ఒకరోజు సాయంత్రం —

తను అప్పటిదాకా రామాలయంలో చెడుగుడు ఆడుకుని ఇంటికొస్తున్నాడు. సీమచింతచెట్లకి కాయలు విరగ కాస్తున్న రోజులవి. మునసబుగారి వాముల దొడ్డి చుట్టూ సీమచింతచెట్లు ఎక్కువ. కాసిని కాయలు కోసుకోవాలని తను ఆ దారిన వస్తున్నాడు. మునసబుగారి వాముల దొడ్లోకి వొచ్చేసరికి చాలా మంది పిల్లలు కనుపించారు. వాళ్లంతా ఆడుకుంటున్నారు.

తను సీమచింతకాయలు కోసుకొని వాళ్లదగ్గరగా వెళ్ళేడు. ఉన్నటుండి తన దృష్టి గడ్డివామికిపక్కగానక్కికూర్చున్న గాంధీ, సుజాతల మీదికి మళ్ళింది.

గాంధీ మునసబుగారబ్బాయి, సుజాత వాళ్ళచుట్టా లమ్మాయి.

తను వాళ్లున్నచోటికి వెళ్లాడు.

గాంధీ సుజాత ఎదురెదురుగా కూర్చుని ఇసుకలో పిచ్చికగూళ్లు కడుతున్నారు. 'ఇక్కడేం చేస్తున్నార్రా?'' తను అడిగేడు: ''ఆడుకుంటున్నాం" అంది సుజాత. ''అవును. మొగుడు పెళ్లాల ఆట. మా సుజాతని ముద్దుపెట్టుకున్నా కూడా" గాంధీ. ''ఛీ.... పో.... బావా ....'' సుజాత లేచి పరుగెత్తుకుపోయింది—తను కడుతున్న పిచ్చికగూటిని తనే చెడగొట్టేసి.

---

''మన వివాహమైతే ఇంట్లో రుచికరమైన భోజనం వండగల వంటమనిషి కూడా ఉంటుంది!'' అన్నదామె.

''అలాగా? నీవు మంచి వంట మనిషివని నాకు తెలియదు.'' అన్నాడు అతను.

''నేనా? నాకసలు వంట చేయటం రాదు ...నాతోపాటు వొచ్చే మా అమ్మ బ్రహ్మాండంగా వంట చేయగలదు!''

గాంధీ, సుజాత చిన్న పిల్లలే అయినా ఎంత ఆనందంగా ఉన్నారప్పుడు, మరి. అమ్మా నాన్న పెద్ద వాళ్లు గదా అలా ఎందుకు వుండరు.? నాన్నేమో ఎప్పుడూ తాగి రావటం, అమ్మని చావగొట్టటం, అమ్మేమో అయన్నీ శాపనార్థాలు పెట్టూ వుండటం— ఏమిటిదంతా? వీళ్ళెందుకని మంచిగా వుండరు? మంచి తనమంటే ఏ‌విటో వీళ్ళకి తెలీదా అసలు.?

రంగడికి బుర్ర వేడెక్కిందిం, మంచం కోటికి ఆనుకొని నడుం వాల్చేడు, కొద్ది సేపటికీ అతనికి నిద్రపట్టింది.

సాంబశివం గారు పాఠం చెప్తున్నారు. కంఠస్వరంలో ఆర్ద్రతని ధ్వనింప చేస్తూ చదివారు, "నేనిక జానకీ సతిన్ కానల ద్రోయిబంచుట సుఖంబని యెంచితి"—

"అని చెప్పేర్ట శ్రీ రాములవారు లక్ష్మణస్వామివారికి." రంగడు లేచి నిల బడ్డాడు.

"మీ కేమైంది లక్ష్మణస్వామివారూ" ఎవరో కొంటెగా కూసేరు. క్లాసంతా గొల్లుమంది.

"సైలెన్స్-సైలెన్స్" అని అరిచి, ఏ‌విట్రా రంగా?" అడిగేరు మాష్టారు.

"సీతను రాము డెందుకని అడవులకు పంపించాడండీ?" రంగడి ప్రశ్న.

"డైరెక్టరుగారలా చెయ్యమని చెప్పారు గనుక, నాయనా."

మరోసారి పిల్లలంతా నవ్వేరు.

"కూర్చో .. చెప్తాను" మాష్టారు పై పంచెని అంచుపై కొచ్చేటట్టు సరి చేసుకున్నారు. రంగడు కూర్చుని ఉత్సుకతతో డెస్క్ మీదికి వంగేశా.

"శ్రీరాములవారు లీలా మానుష విగ్రహుడు, అవతారమూర్తి. లోకోప వాదానికి వెఱచి సీతని త్యజించాడు, అందు కనే ఎంతో బాధగా, "అవనిజకు నాకు తీఱె ఋణానుబంధము" అని వాపోయాడు.




"అవతారమూర్తిగదా - లోకోపవాదం ఏఁవిటి సార్" రంగడు అడిగాడు.

"అదంటే .... కుంటి ప్రశ్నలూ మవ్వూనూ.... కూర్చో ...." సాంబశివం గారు కసురుకున్నారు.

రంగడు బెరుగ్గా ఆయనవైపు చూస్తూ కూర్చున్నాడు. తన సందేహం తీరలేదు రంగడికి. పెళ్ళాన్ని వదిలేసిన రాముణ్ణి తలుచుకుంటే, తల్లిని చావగొట్టే తన తండ్రే గుర్తుకు రాసాగేడు.

రంగడికి మనస్సు చెడిపోయింది.

సాయంత్రం కోటయ్యతాత దగ్గఱ కూర్చున్నప్పుడు, ఆయన్ని అడుగుదా మనుకున్నాడు రంగడు- కానీ వీలుకాలేదు. దగ్గు-ఆయాసంతో బాధ పడుతున్న కొటయ్యతాతకి, ఇలాంటి ప్రశ్నలతో ఇంకా బాధ కలిగించకూడదనుకుని వూరు కున్నాడు——

* * *

మనకి చీకటిగా వుంది.

వంతెన దిగి మలుపు తిరిగేడు రంగడు. అతను తన మిత్రుడి ఇంటికి బయల్దేరేడు- ఏవో పుస్తకాల కోసం. తాను కొనుక్కోని పుస్తకాల్ని వాళ్ళ దగ్గఱా-వీళ్ళ దగ్గఱా సేకరించుకుని చదువుకోవటం రంగడికి అలవాటు.

ఉన్నట్టుండి రంగడి చూపులు ఒక చోట నిలిచేయి. డాక్టరు సాయిబాబు—ఆ యింటి గుమ్మం దాటి లోపలికి వెళ్ళిపోయాడు.

రంగడు అప్రయత్నంగా నడక వేగం హెచ్చించాడు. ఆ యింటి దాకా వచ్చి ఆగేడు. అతని చూపులు ఆ యింటి పశిస రాల్నీ, ఇంటినీ పరీక్షించ సాగినై.

"పేరుకు పెద్ద డాక్టరు, బుద్ధి మాత్రం...."

రంగడు నివ్వెరపోయి ప్రక్కకు చూసేడు. ప్రక్క యింటి గుమ్మంలోంచి ఇద్దరు నడివయస్సు వ్యక్తులు అతన్ని దాటుకు వెళ్తున్నారు.


"ఆ మాటంటే ఊరుకోను నేను. డాక్టరుబాబు బంగారం లాంటి వ్యక్తి. ఈ వ్యవహారమంటావా. దీనికిదే.... ఇది వేరు."

రంగడికి ఉత్సుకత ఎక్కువయింది. వాళ్ళ వెనగ్గా నడవటం మొదలెట్టేడు.

"వేరూ లేదు, మానూ లేదు. అంతా కొమ్మ మహత్యం. అయినా దాని తెలివికి మెచ్చుకోవాల్లే."

"తెలివేం వుంది. అది దాని వృత్తి మరి. సానిది సానిదే గదా!"

రంగడు హఠాత్తుగా 'అబ్బా' అను కున్నాడు: కుడికాలు కొంచెం పైకి ఎత్తి బొటనవేలు పట్టుకు చూసుకున్నాడు. చేతికి నెత్తురైంది. "దీని దుంప తెగ—ఎదురు దెబ్బ" అనుకున్నాడు. కిందికి వంగి




కొంచెం మట్టి తీసి వేలు మీద అద్దేడు. ఇంతలో కుక్క ఒకటి ఆప్యాయంగా అతనిమీదికి లంఘించింది-భౌ భౌమంటూ. దాన్ని పక్కకు తోలుతూ ముందుకు కదిలేడు. కొన్ని గజాలు నడిచేడు.

ఇందాకటి వ్యక్తులిద్దరూ టీ దుకాణంలోకి వెళ్లేరు.

రంగడు అక్కడే ఆగి, వెనక్కి తిరిగి ఆ యింటికేసి అదోలా చూసేడు. "డాక్టరుబాబు అరటి చెట్టులాంటి మనిషి' అన్న కోటయ్యతాత మాట అతన్ని కలత పరచింది.

రంగడికి చాలా ఆలోచనలు వచ్చేయి.

* * *

దీపపు బుడ్డి క్రీనీడ తన మీద పడుతోంది. కళ్లు నులుముకుని మళ్ళీ చూసేడు రంగడు. ఆ దృశ్యం అలాగే కనిపిస్తోంది.

కలత నిద్రలో తనను తట్టి లేపినట్లు వినిపించిన మాటలు నెమరు వేసుకున్నాడు రంగడు—"చుక్కా, నువ్ నా పాలిటి దేవతలాంటి దానివే."

రంగడు మరికొంచెం పత్తిగిలి అనువుగా పడుకున్నాడు. ఇప్పుడతనికి తల్లీ తండ్రీ మరీ స్పష్టంగా కనిపిస్తున్నారు.

"చుక్కా....." మల్లన్న గోముగా పిలిచేడు.

"ఊఁ.. ' మత్తుగా అన్నది చుక్కమ్మ

చుక్కమ్మ ఒళ్లో తల పెట్టి పడుకుని వున్నాడు మల్లన్న. అతని చేతులు రెండూ ఆమె చెక్కిళ్ళని నిమురుతున్నాయి.... క్షణాల తర్వాత, చుక్కమ్మ తల క్రిందకు వంచింది.

రంగడికి సిగ్గేసింది. కళ్ళు మూసుకున్నాడు. అతని మనసంతా వింత ఆనందంతో తేలిపోసాగింది. కాని, ఊపిరి బిగపట్టి వుండటంతో గుండె బరువెక్కినట్లైంది. నరాల వెంట చలి జివ్వుమన్నట్లైంది. కాని—శరీరమంతా చెమట పట్టింది. భారంగా పక్కకు తిరిగేడు.

రంగడికి డాక్టరు సాయిబాబు, ఆ యిల్లు గుర్తుకొచ్చేరు "అవనిజకు నాకు తీరె ఋణానుబంధము' అన్న రాముడు గుర్తుకొచ్చేడు. సాంబశివంగారు చదువుతూ వుండే పద్యాలు గుర్తుకొచ్చినై. తల్లిని ముళ్ళగోరింట పొదలోకి తోసిన తండ్రి రూపమూ కళ్ళకు కట్టింది.

రంగడి మనస్సు కలచినట్లైంది. వీటన్నిటినీ అతను పాటికి పదిసార్లు నెమరు వేసుకోసాగేడు. కానీ, అతనికి ఏవీ అవగాహన కాలేదు తనకున్న పరిజ్ఞానంతో జరిగిన సంఘటనల్ని ఒక దానితో వొకటి కలపాలని ప్రయత్నించాడు అయితే, ఎక్కడో ఒకచోట ఒకనట్టు తొలగి పోతోంది.

* * *

మర్నాడు—

సాంబశివరావుగారు పద్యం చదువుతూ వుంటే లేచి నిలబడ్డాడు రంగడు.

"ఏమి లక్ష్మణా. నిన్నటి సందేహమే నిన్నుం బట్టి పీడించుచున్నదా నాయనా!"

వెనక బెంచీ పలకరించింది.

"ష్.... సైలెన్స్ ..." అని అరిచి. "ఏమిటి రంగా?" అడిగేరు, సాంబశివంగారు.

"అదే సార్....నిన్నటి నా ప్రశ్న." రంగడు నసిగేడు.

"కూర్చో...."

రంగడు కూర్చున్నాడు. సాంబశివంగారు చెప్పసాగేరు 'శ్రీరాముడు అవతారమూర్తే అయినప్పటికీ మానవుడు. కనుక తన ప్రవర్తనలో—కేవలం ఆ సందర్భంలో ఒక మానవుడెలా ప్రవర్తిస్తాడో అలాగే వర్తించాడు. మనిషి అన్న ప్రతివాడూ రాగద్వేషాలకు అతీతుడు కాడు కాలేడు. ఇది గొప్ప సత్యం. అందుకనే మనిషిగా అవతారమెత్తిన రామునిలోనూ రాగద్వేషాలూ, మంచీ చెడూ మనం

---

● 'రేపు నేనో విస్కీ బాటిల్ తెచ్చుకుంటాను. నన్ను వొదిలెయ్. నీ వ్యవహారం సరిజేసుకుంటాను!" అన్నాడొక నావికుడు కాపలా ఉన్న పోలీసుతో "సరేలే!" అని పోలీసు తల ఆడించాడు.

మర్నాడు నావికుణ్ణి ఆపి, సోదా చేశాడు పోలీసు. ఏమీ దొరకలేదు.

"బాగా ఆలోచించి బాటిల్ తెచ్చుకోలేదు - అవునా?" అన్నాడు పోలీసు

నావికుడు నవ్వి "బాటిల్ నిన్ననే జేరేసుకున్నాను!" అన్నాడు.

జ్యోతి

చూడ గలుగుతున్నాం. అసలు మంచీ చెడుల మిశ్రమమే మనిషి. అందుచేతనే రాముడు సీతని అడవులకు పంపించాడు. తెలిసిందా?"

"తెలిసింది సార్! తెలిసింది...." రంగడి కళ్లు సంతృప్తితో మెరిసిపోయాయి.

*    *    *

స్కూలు వదలగానే చాలా హుషారుగా కోటయ్యతాత దగ్గఱికి బయల్దేరేడు రంగడు. అతని కివాళ చాలా ఆనందంగా వుంది. తాతని అడిగి తెలుసుకోవాలనుకున్న సందేహం సాంబశివం మాస్టారే తీర్చేరు. తాతకే తనిప్పుడు ఆ గొప్ప విషయం చెప్పబోతున్నాడు.

—చేనుగట్టున తాటితోపు పక్కగా ఊళ్ళోకొచ్చేడు రంగడు. అతని అడుగులు త్వరత్వరగా సాగుతున్నై. పంచాయతీ ఆఫీసు మలుపు తిరిగిన రంగడికి ఎదురుగా కనుపించిన దృశ్యం ఆశ్చర్యాన్ని కలిగించింది.

కోటయ్య తాత గుడిసె ముందు చింత చెట్టుక్రింద చాలామంది జనం!

ఒక్క ఉదుటున అక్కడికి చేరుకున్నాడు రంగడు. కోటయ్యతాత కుక్కి మంచంలో నిశ్చలంగా పడివున్నాడు.

రంగడి కళ్ళల్లో నీళ్లు తిరిగినై.

అక్కడున్న వాళ్ళల్లో ఎవరో అంటున్నారు. "పదహారేళ్ళనాడు వెళ్ళిన పిల్ల రేపు వస్తున్నానని రాసిందిట. ఆ ఉత్తరం చూసుకుని ఆ ఆనందంతోనే పడిపోయాడు పాపం. తండ్రి అక్కర్లేదనుకుని పోయిన పిల్లపోక, మళ్ళీ వస్తున్నానని...."

రంగడికి తానెప్పుడో కోటయ్యతాతతో అన్న మాటలు స్ఫురించాయి. 'ఆ అమ్మాయి మంచిది కాదు....' కాని, ఆ వెంటనే సాంబశివంగారి పాఠం గుర్తొచ్చింది.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!